


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 311 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# తిరుమల లడ్డూ వివాదం

- అధికార విపక్ష పార్టీల మధ్య విమర్శలు
- కుటుంబంతో కలసి ప్రమాణం చేస్తామన్న వైవి

**అక్షర విజేత, అమరావతి,**
తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో టీడీపీ, వైసీపీ మధ్య తీవ్రస్థాయిలో విమర్శలు కొనసాగుతున్నాయి. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన సంచలన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే ఈ వ్యాఖ్యలను వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆర్గానిక్ నెయ్యితోనే తాము నైవేద్యాలు, ప్రసాదాలు తయారు చేశామని చెప్పుకొచ్చారు. అయితే, వైసీపీ నేతల మాటలు అన్నీ అబద్ధాలే అని తేలిపోయింది. వైసీపీ హయాంలో ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ల్యాబ్ నిర్ధారించింది. జులై 8న ప్రసాదం శాంపిల్స్‌ని ల్యాబ్‌కు పంపించగా జులై 17న ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చింది. ఆవు నెయ్యిలో సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, బీఫ్ టాలో, పామాయిల్, పంది కొవ్వు కూడా ఇందులో వాడినట్లు నివేదికలో స్పష్టమైంది. దీంతో కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ ద్వారా వైసీపీ బండారం బట్టబయలైనట్లైంది. నెయ్యి కొనుగోళ్లలో ఎటువంటి నాణ్యత పాటించలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ఆధారాలతో సహా నిరూపించారు. తిరుమల లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదం నుంచి నిత్యాన్న ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారని తెలిపారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉపయోగించి తయారు చేయాల్సిన శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో జంతువుల కొవ్వును కలిపారని చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల నెయ్యి ఉపయోగించారని సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి మాత్రమే ఉపయోగించామని, ఏ జంతువు నెయ్యి వాడలేదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై తిరుమల దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేస్తానని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. వైవీ సవాల్‌పై టీడీపీ నేత కొలికిపూడి శ్రీనివాస్ స్పందించారు.





## హోంమంత్రి అనితను కలిసిన నటి జెత్వానీ

- తనకు రోణ కల్పించాలని మరోమాఉ వినతి
- కేసు త్వరగా తేల్చేలా చేయాలని అభ్యర్థన



**అక్షర విజేత, అమరావతి,**
తనకు తన కటుఉంబానికి రక్షణ కల్పించాలని వైసీపీ ప్రభుత్వంలో వేధింపులకు గురైన ముంబై నటి కాదంబరి జెత్వాని కోరారు. ఈ మేరకు గురువారం ఏపీ హోంమంత్రి అనితను రాష్ట్ర సచివాలయంలో కలిశారు. తనపై వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలంటూ హోంమంత్రిని కోరారు. ఈ సందర్భంగా మరోసారి ఈ కేసుకు సంబంధించి సంచలన విషయాలను నటి కాదంబరి జెత్వాని మీడియాకు వెల్లడించారు. నా తల్లిదండ్రులు, అడ్వకేట్‌తో కలిసి ఈరోజు హోంమంత్రిని కలిశా. నాపై వైసీపీ నేతలు ఫాల్స్ కేసు పెట్టారని వివరించా. నాపై తప్పుడు కేసులు పెట్టిన వారిపై చాలా గట్టిగా పోరాటం చేశా. నాకు, నా ఫ్యామిలీకి రక్షణ ఇవ్వాలి. నన్ను వైసీపీ

2

## రుణాల రీషెడ్యూల్‌లింగ్ సద్వినియోగం చేసుకోవాలి

- వినియోగ, కొత్త మూలధన రుణాలూ పొందేందుకు వీలు
- బాధితులు త్వరితగతిన బ్యాంకులకు దరఖాస్తులు సమర్పించాలి
- రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**విజయవాడ,సెప్టెంబర్19(ఆర్ఎన్ఎ):**
వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు లబ్ది చేకూర్చేందుకు బ్యాంకులు ముందుకొచ్చి కల్పించిన రుణాల రీషెడ్యూలింగ్ సౌకర్యాన్ని బాధితులు సద్వినియోగం

2

## వైసిపిలో త్యాగాలకు విలువ లేదు

- కలసి నడిచిన వారికి చోటు లేకుండా చేశారు
- వైకాపా అధినేత జగన్‌పై బాలినేని విమర్శలు
- పవన్‌తో భేటీ..కలిసి నడుస్తానని వెల్లడి
- వైకాపాలో ఇమడలేక పోతున్నామన్న సామినేని

**అక్షర విజేత, అమరావతి,**
జనసేనాని పవన్‌తో కలసి నడుస్తామని, కూటమి బలోపేతానికి కట్టుబడి ఉన్నామని మాజీమంత్రి



## బుడమేరు అక్రమణలపై చర్యలు

- విజయవాడ పరిధిలో అనేక ఆక్రమణలు
- మంత్రి నిమ్మల రామానాయుడు



2లో

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## హోంమంత్రి అనితను కలిసిన నటి జెత్వానీ

నేతలు మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టారు. నాకు వ్యక్తిగతంగా చాలా నష్టం కలిగించారు. దానికి పరిహారం ఇవ్వాలని అడిగాం. మాకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని కోరా. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ధన్య వాదాలు. ప్రభుత్వం, మీడియా మాతో కలిసి పోరాటం చేశారు. ఈ కేసులో పొలిటికల్ ఇన్వాల్వ్‌మెంట్ ఎంత ఉందనేది తెలియదు. అంతా పోలీసుల విచారణలో తేలుతుందని నటి కాదంబరి జెత్వాని తెలిపారు.అనంతరం మీడియాతో న్యాయవాది నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముంబైలో నటి కాదంబరి జెత్వానిపై ఉన్న కేసుపై అక్కడ తేల్చుకుంటారు. ఆమె ఐఫోన్లు 2 సార్లు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారు దానికి సంబంధించిన అలర్ట్‌లు వచ్చాయి. ఐఫోన్లు ఓపెన్ చేయడం కుదర కపోవడంతో దాంట్లో ఉన్న డేటా డిలీట్ చేయాలని చూశారు. ఫోన్ లాక్ ఓపెన్ చేయాలని చూడటంతో నటి కాదంబరి జెత్వానికి మెయిల్ అలెర్ట్ వచ్చింది. ఐఫోన్‌లో సూపర్ సెక్యూరిటీ ఉండటం వల్ల ఫోన్ ఓపెన్ చేయలేకపోయారు. ఈ కేసులో నటి కాదంబరి జెత్వానికి న్యాయం జరగాలి. భారతదేశ చరిత్రలో ఐపీఎస్ అధికారులు ఇన్వాల్వ్ అయినా ఇలాంటి కేస్‌ను ఇప్పటి వరకు చూడలేదు. దుబాయ్‌లో ఉన్న ఆమె బ్రదర్‌కు ఇచ్చిన లుక్‌ఔట్ నోటీసును వెనక్కి తీసుకున్నందుకు ధన్యవాదాలు. ఈ కేసులో పెద్దవాళ్ల పేర్లు ఉన్నాయని విచారణలో తెలిస్తే వారిపైన పోరాటం చేస్తాం. నటి కాదంబరి జెత్వానికి 23 రోజుల బెయిల్ వేయలేదంటే ఈ కేసు గురించి అర్థం చేసుకోవాలి. ఈ కేసులో ఎంత అధికార దుర్వినియోగం జరిగిందో అర్థమవుతోంది. ఆమెకు బెయిల్ వచ్చాక అప్పటి సీపీ కాంతిరాణాను కలిశారు. ఫాల్స్ కేస్ తీసేయాలని అడిగారు. అయితే ఈకేసును తీసేయలేదు' అని న్యాయవాది నర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## వైసిపిలో త్యాగాలకు విలువ లేదు

బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అలాగే పవన్‌తో బాలినేని, సామినేని ఉదయ భానులు వేర్వేరుగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌రెడ్డికి విశ్వసనీయత లేదని సంచలన విమర్శలు చేశారు. వైసీపీలో త్యాగాలు చేసిన వారికి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌ను గెలిపించాలని ఆనాడు రాజీనామాలు చేశామని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను జగన్‌రెడ్డి మరిచిపోయారని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు. సభల్లో జగన్ ఎప్పుడూ తన గురించి మాట్లాడలేదని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి వాపోయారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ పవన్ కళ్యాణ్ తన గురించి మాట్లాడారని ప్రశంసించారు. తనపై పవన్ ఎంతో అభిమానంతో ఉన్నారని కొనియాడారు. పవన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. తనతోపాటు కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు కలిసి జనసేనలో చేరుతారని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు.పవన్ కళ్యాణ్‌తో భేటీ తర్వాత జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నాను. ఒంగోలులో సభ ఏర్పాటు చేసి అక్కడ జనసేన కండువా కప్పుకుంటాను. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు నాతో జనసేనలోకి వస్తారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో పనిచేశాను. నా మీద నమ్మకంతో నాకు వైఎస్ రాజకీయ భిక్ష పెట్టారు. ఆరోజు జగన్‌తో కలిసి నడిచాం. నేను, 17మంది నేతలు కాంగ్రెస్‌కు రాజీనామా చేశాం. జగన్ ఎదగాలని మేము అప్పుడు ఉప ఎన్నికల్లో గెలిచి ప్రతిపక్షంలో ఉన్నాం. మా డబ్బులతో గెలిచి జగన్ వెంట నడిచాం. జీవితాంతం నా గుండెల్లో ఉంటారని జగన్ చెప్పారు. ఈ 17 మందిని వదలకుండా అండగా ఉంటాం అన్నారు. విశ్వసనీయత అని పదేపదే చెప్పే నువ్వు ఈ 17 మందిలో ఒక్కరినైనా మంత్రిని చేశావా. జగన్ మనస్తత్వం అందరూ తెలుసుకోవాలి. వైఎస్ మీద అభిమానంతో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వైసీపీలో కొనసాగానని మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల జనసేనలోకి రాలేదు. నాకు పదవులు ముఖ్యం కాదు.. గౌరవం ముఖ్యం. పవన్ కళ్యాణ్‌కు ఇదే విషయాన్ని చెప్పి పార్టీ లోకి వస్తున్నా. నా చేరిక మీద సోషల్ మీడియాలో ఏవో ట్రోల్స్ చేస్తున్నారు. కూటమి పక్షాన అందరం కలిసి పని చేస్తాం. పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం నా పని తీరు ఉంటుంది. మూడు పార్టీల నేతలను కలుపుకుని వెళ్తాం. అడిగిన

## అవార్డ్ అందించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ... పశ్చిమ గోదావరి

**అక్షరవిజేత,భీమవరం:**



అఖిల భారత బీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులుగా విస్తృత సేవలు అంధించినటువంటి డా "సత్యవాద శ్రీనివాసుకు(ఉండి వాసు)ఇండియన్ ఎక్సెలెన్స్ నేషనల్ అవార్డ్ వరించిం చింది. హేర్యానా రాష్ట్ర గవర్నర్ హెచ్ ఈ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఆ అవార్డును శ్రీనివాస్ అందుకున్నారు. సత్యవాడకు శాలువాతో సత్కరించిన గవర్నర్ మీ సేవలు అభినందనీయమని అన్నారని ఆయన అన్నారు.. ఒక రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డ్ తీసుకోవడం చాలా ఆనందాదాయకమని, ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయకు హృదయపూర్వక ధన్యవాదాలని శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికే పలువురు పెద్దలతో భారతీయ రత్న, ప్రజాబంధు,సర్దార్ తో పాటు పలు బిరుదులు పొంది ఉన్నానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అఖిల భారత బీసీ సమాఖ్య పశ్చిమగోదావరి జిల్లా ప్రచార కార్యదర్శి అరివెల్లి బలరాముడు, బీసి నాయకులు మూల సురేష్ బాబు,ఉప్పాడ శ్రీనివాస్, బొడ్డుపల్లి నారాయణతో పాటు పలువురు సభ్యులు శ్రీనివాసుకు అభినందనలు తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - డాక్టర్ జయప్రకాష్

**అక్షర విజేత, దేవరపల్లి**




తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం పోతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బంది డాక్టర్ జయప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అనారోగ్యాలకు గురుగాకుండా ఉంటారని. సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛతాహి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రుణాల రీషెడ్యూల్‌లింగ్ సద్వినియోగం చేసుకోవాలి

చేసుకోవాలని.. వినియోగ రుణాలు, కొత్త మూలధన రుణాలూ పొందేందుకు వీలున్న నేపథ్యంలో బ్యాంకులకు దరఖాస్తులు సమర్పించాలని రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు.గురువారం లీడ్ బ్యాంక్ యూబీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. బ్యాంకర్లు, బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అదే విధంగా ఈ రుణాలకు మూడు నెలల మారటోరియం, 36 నెలల రీపేమెంట్ పీరియడ్ వర్తిస్తుందన్నారు. చిన్న వ్యాపార, వాణిజ్య సంస్థలకు తమ అవసరాలకు అనుగుణంగా పెట్టుబడికోసం కొత్త రుణాలు కూడా మంజూరు చేయొచ్చన్నారు. సహజ విపత్తు ప్రభావిత జిల్లాకు ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం అందించాల్సిన అన్ని సహాయసహకారాలనూ అందించేందుకు బ్యాంకర్లు కృషిచేయాలన్నారు. బల్క్ మెసేజ్‌లతో పాటు నేరుగా కూడా మాట్లాడి బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకునేలా వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ప్రోత్సహించాలని, చేయిపట్టి నడిపించాలని సూచించారు. నీట మునిగిన గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు చొప్పున, మొదటి, ఆపై అంతస్తుల్లోని ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పరిహారాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని.. దీనికితోడు రుణాల రీషెడ్యూల్, వినియోగ, కొత్త రుణాల మంజూరు చేయడం ద్వారా బాధితులను కష్టాల నుంచి గ్టటెక్కించవచ్చని పేర్కొన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ కేంద్రం విజయవంతమైన నేపథ్యంలో ఇదే తరహాలో ప్రత్యేక బ్యాంకింగ్ సేవల ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటుచేయడం జరుగుతోందని జె.నివాస్ తెలిపారు. వరద ప్రభావంతో దాదాపు 48 వేల వాహనాలు దెబ్బతిన్నాయని.. నష్టం వాటిల్లిన ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఇప్పటికే పరిహారం ప్రకటించడం జరిగిందని.. ఇదే విధంగా ఇన్సూరెన్స్ లకెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించ డం జరుగుతోందన్నారు. చిన్నిచిన్న రిపేర్లు అవసరమైన వాటిని బాగుచేయించే పక్రియ రెండు, మూడు రోజుల్లో పూర్తవుతుందన్నారు. ఎంఎస్ఎంఈలకు సంబంధించి అన్ని విధాలా అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతోందని నివాస్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అధికార యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తోందని, దీనికి బ్యాంకులు కూడా తోడై సమష్టి కృషితో బాధితులకు చేయూతనందించాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. డీసీసీ, ఎస్ఎల్‌బీసీ వరుస సమావేశాలు, గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనర తదితరాలతో ప్రాథమికంగా ఖరారైన నిర్ణయాలను సమర్థవంతంగా అమలుచేసేందుకు బ్యాంకర్లు కృషిచేయాలని కలెక్టర్ సృజన కోరారు. బీమా సంస్థలకు అందిన ÷–లకెయిమ్‌లు, సెటిల్‌మెంట్‌లో పురోగతి తదితర అంశాలపైనా సమావేశంలో చర్చించారు.సమావేశంలో యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, వివిధ బ్యాంకులు, బీమా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**అక్షరవిజేత,భీమవరం:**

గురువారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం విష్ణు కాలేజీ నుండి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. తొలుత సైకిల్ ర్యాలీని భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. సైకిల్ ర్యాలీ కార్యక్రమం విష్ణు కాలేజీ మెయిన్ గేట్ నుండి బివి రాజు సర్కిల్ వరకు ప్లకార్డులు చేత పట్టుకుని, పర్యావరణం పై స్లొగన్స్ ఇస్తూ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. జిల్లా కలెక్టర్, ఉండి శాసనసభ్యులు సైకిల్ ను చాలా వేగంగా పోటాపోటీగా నడపడం ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు, ఆశ్చర్యాన్ని కలగజేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసి న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పర్యావర ణహిత వాతావరణాన్ని నెలకొల్పే ఆలోచన కలగజేసేందుకే సైకిల్ ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు. సైకిల్ వాడడం వలన వాహనాల కాలుష్య నియంత్రణతో పాటు, వ్యక్తిగత దేహదారుడ్యానికి ఉపయోగపడుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోగలుగు తామన్నారు. అప్పుడే సమాజం ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా విద్యార్థులు సైకిల్ తొక్కడం అలవర్చుకోవాలని, చిన్న చిన్న దూరాలకు సైకిల్ పై వెళ్లడం చాలా మంచిదని ఈ సందర్భంగా హితవు పలికారు. వాయు కాలుష్యం నియంత్ర ణతో పాటు, ఆయిల్ వినియోగం కూడా చాలా తగ్గుతుందని స్పష్టం చేశారు. కొన్ని పాశ్చాత్య దేశాలలోని ప్రజలు ఎక్కువగా సైకిల్ పై ప్రయాణించడం జరుగుతుం దని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం సరైనది కాదని, మనం ఉన్న ప్రదేశంలో చెత్త వేసేందుకు అవకాశం లేనప్పుడు దానిని కింద పడవేయకుండా నిర్ణీత ప్రదేశంలో మాత్రమే పడవేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు మార్గదర్శకులుగా నిలవాలని, ఎవరికి వారు స్వచ్ఛందంగా ఆలోచన చేసినప్పుడే మార్పు తప్పకుండా వస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ ఆద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ విద్యార్థులు, యువత చిన్నతనం నుండే మంచి అలవాట్లు నేర్చుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోగలమన్నారు. సైకిల్ తొక్కడం వల్ల మంచి ఆరోగ్యం, శరీర సౌష్టవం చేకూరుతా యని, కనీసం రోజుకి అరగంట పాటు సైకిల్ తొక్కాలని ఈ సందర్భంగా తెలిపారు. చెత్తను వేసేముందు ఒక్క క్షణం ఆలోచన చేయాలని, పరిసరాల్లో డస్ట్ బిన్ లేనప్పుడు వాటిని జేబులో గాని, మహిళలు పర్సులో గాని పెట్టుకుని డస్ట్ బిన్ వున్న ప్రాంతంలో మాత్రమే వేయాలని సూచించారు.

భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ పరిసరాల పరిశు భ్రతకు ఎవరికి వారు బాధ్యత వహించాలన్నారు. మన ఆలోచనలో మార్పు రావాలని రోడ్లపై చెత్త, ఉమ్మి వేయరాదన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలన్నారు. పరిశుభ్రమైన పచ్చని భీమవరం ఏర్పాటుకు మీ అందరి తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కనీసం రోజుకి 20 నిమిషాలు సైక్లింగ్ చేస్తే ఎంతో మంచిదని, పర్యావరణానికి కూడా హితం చేకూరుతుందన్నారు. అన్ని షాపుల వద్ద చెత్త వేసేందుకు డబ్బాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈరోజు మనం ఐ లవ్ భీమవరం వాల్ వద్ద నుండి మాట్లాడుతున్నామని, దానిలో ఐ లవ్ భీమవరం అనే మాటను ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని స్వచ్ఛతకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నోడల్ అధికారి మరియు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.వి.నాగేశ్వరరావు, భీమవరం డిఎస్పి ఆర్.జి జై సూర్య, విష్ణు కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ. అర్. కృష్ణంరాజు, డైరెక్టర్ పి.శ్రీనివాసరాజు, డీఈవో జి.నాగమణి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గణపతి రావు, భీమవరం తహసిల్దార్ అర్.రాంబాబు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో కూడిన విద్యను అభ్యసించాలి

### - ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు

### కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభం

**అక్షర విజేత, దేవరపల్లి**



తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దుద్దుకూరు రంగరాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గం స్థాయి ఎంపిక పోటీలను గురువారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను ఘనపరిచి, గోపాలపురం నియోజకవర్గంలోని. క్రీడాకారులు జాతీయస్థాయిలో మంచి గుర్తింపుని తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే క్రీడాకారులకు తమ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, జడ్పిటిసి పి స్వర్ణలత, వైస్ ఎంపీపీ ఎస్ సుబ్బారావు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్, ముళ్ళపూడి దొరాజి చౌదరి, సర్పంచ్ బొంత నాగమణి, ఎంఈఓ ఎం తిరుమల దాసు, కంటిపూడి సుబ్బారావు, హెచ్ఎం స్వర్ణకుమారి, ఫిజికల్ డైరెక్టర్లు ఓరుగంటి నాగరాజు, రామకృష్ణంరాజు, ఆచంట వెంకటేశ్వరరావు. వీటిలో, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

## బుడమేరు అక్రమణలపై చర్యలు

**విజయవాడ,అక్షర విజేత,**

బుడమేరు అక్రమణలపై చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుడమేరు ప్రహహించే చుట్టుపక్కల ప్రాంతాల్లో 3051 ఆక్రమ నిర్మాణాలు చేపట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. చాలా వరకూ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు. ఈరోజు ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఓల్డ్ ఛానల్ వైపు బుడమేరు వెళ్తుందని అన్నారు. ఇది వెలగలేరు, కౌలూరు, ఇలప్రోలు,

సత్యవాడ శ్రీనివాసుకు ఇండియన్ ఎక్సెలెన్స్ నేషనల్ అవార్డ్....

## అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి

### - ఉత్కంఠ రేపుతున్న తెలుగు విద్యార్థుల మరణాలు

**అక్షర విజేత, దేవరపల్లి**



నాలుగు నెలల కాలంలోనే ఓకే నియోజకవర్గంలో ముగ్గురు విద్యార్థులు మరణంతో ఆందోళనలో తల్లిదండ్రులు.తమ పిల్లలు ఉన్నత శిఖరానికి చేరాలని కోటి కలల ఆశతో విదేశాలకు పంపిన తల్లిదండ్రుల కలలు కల్లలుగా మిగిలిపోతు న్నాయా? విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి పురిటిగడ్డకు ఏదో చేద్దామని ఆశగా వెళ్లిన విద్యార్థులు వికత జీవులుగా మారడానికి కారణాలు ఏమిటి అంతు చిక్కని ప్రశ్న ఏడిపిస్తుంది.. తూర్పుగో దావరి జిల్లా గోపాలపురం మండలం చిట్యాల గ్రామానికి చెందిన విద్యార్థి యూఎస్ లో మరణించినా విషయం మరవకముందే నల్లజర్ల మండలం ప్రకాష్ రావు పాలన్నీ చెందిన ముత్తిన రమేష్ మరణ వార్త సంచలనం రేకెత్తిస్తుంది.ప్రకాష్ రావు పాలెం చెందిన రమేష్ 2022 లో ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికా వెళ్లి చదువుతున్న నేపథ్యంలో గత ఆదివారం స్నేహితులతో కలిసి బయటికి వెళ్లి వచ్చిన రమేష్‌ఈరోజు చుట్టుపక్కల వారు దుర్వాసన రావడంతో సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేయగా రూములో మరణించి ఉన్నట్లు తల్లిదండ్రులకు తెలియజేశారు...మరణ వార్త తెలియగానే నల్లజర్ల మండలంలో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది.

## ఘనంగా నిమ్మలపాటి వీధి వినాయకుని నిమజ్జనం

**అక్షర విజేత, దేవరపల్లి**



తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి నిమ్మలపాటి వీధిలో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో. ఘనంగా నిర్వహించారు గురువారం వినాయక నిమజ్జనం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు దేవరపల్లి గ్రామ పురవీధుల్లో వినాయకుని ఊరేగించారు. ప్రత్యేక వాహనంలో. పూలతో అలంకరించి, మేళ తాళాలతో, బ్యాండ్ మేళాలతో, బుట్ట బొమ్మలతో, బా నా సంచాలతో. అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో వినాయక ఉత్సవాలు నిర్వహణ కమిటీ సభ్యులు ఆకుల దుర్గారావు,, కవల రాంబాబు, ఆకుల రాంబాబు, కల్లేపల్లి సత్యనారాయణ, సిద్దా బోస్, కుప్పాల రామారావు, సిద్ధ సతీష్, బొమ్మిడి గోవింద్, కవల గణపతి, కవల రాంబాబు. బి దుర్గా శ్రీనివాస్. ఇతర ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగింపు కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

# క్రేజీ గైస్ ఆధ్వర్యంలో భారీ అన్న ప్రసాద వితరణ

**అక్షర విజేత గోపాలపట్నం::**
గ్రేటర్ విశాఖ 89వ వార్డు కొత్తపాలెం పరిధి అప్పన నరసయ్య కాలనీలో క్రేజీ గైస్ ఆధ్వర్యంలో గురువారం భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దొడ్డి కిరణ్ మాట్లాడుతూ క్రేజీ గైస్ 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలలో పాల్గొనడం నాకు ఆనందంగా ఉందని అన్నారు, ఈ సందర్భంగా 1500 మంది భక్తులకు దొడ్డి కిరణ్ చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ గావించారు, కార్యక్రమంలో క్రేజీ గైస్ సంఘ సభ్యులు కే చరణ్, మధు వర్మ, చైతన్య, కిరణ్, రాజేష్, వెంకటేష్, దేనిష్, వేణు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# కల్లుకుంట మాదిగ గోవిందమ్మకు పూర్తి న్యాయం చేయాలని కలెక్టర్ కార్యాలయం ముట్టడి! పాల్గోన్న దళిత ప్రజా సంఘాలు నేతలు, పెద్దకడుబూరు మాదిగలు!





**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:**
పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామ మాదిగ గోవిందమ్మ కు పూర్తి న్యాయం చేయాలని దళిత,ప్రజా సంఘాలు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముట్టడించి కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేశారు అనంతరం దళిత నాయకులు సల్మాన్ రాజు మాట్లాడుతూ కల్లుకుంట గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి గోవిందమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని వంద మంది పై గా గోవిందమ్మ పై దాడి చేసై పోలీసులు కేవలం పది మంది పై మాత్రమే కేసులు నమోదు చేయడం చాలా దారుణమైన విషయం అని మాదిగ గోవిందమ్మ పై దాడి చేసిన వారందరిపై కేసు నమోదు చేసి వారందరినీ అరెస్టు చేయాలి అని జిల్లా కలెక్టర్, ఎస్పి కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి గోవిందమ్మ కుటుంబానికి ఆర్థికంగా అందుకోవాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అనంతరం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో దళిత,ప్రజా సంఘాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపాడు మాజీ సర్పంచ్ చంద్ర తల్లి మృతదేహానికి నివాళులు అర్పించిన తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పాలకుర్తి దివాకర్ రెడ్డి





**అక్షర విజేత మంత్రాలయం:**
కోసిగి మండలం పల్లెపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ చంద్ర తల్లి అనారోగ్యంతో ఈరోజు తెల్లవారుజామున కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి ఆమె మృతికి సంతాపం తెలియజేశారు.వెంటనే కుమారుడు పాలకుర్తి దివాకర్ రెడ్డిని పంపించారు.పల్లెపాడు గ్రామానికి కోసిగి మండల నాయకులతో కలిసి దివాకర్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు.ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, అన్నీ విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా వాణిజ్య విభాగం నాయకులు పెండ్యాల భరద్వాజ శెట్టి, మీడియా కోఆర్డినేటర్ విజయం రామిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొండగేని వీరారెడ్డి, దుబ్బ వీరారెడ్డి, నాడిగేని మహాదేవ, చిన్నభూంపల్లి



మాజీ సర్పంచ్ మాధవరం నర్సింహులు, మాలపల్లి భీమయ్య,ఎంపీటీసీ రాజు,బెళగళ్ సర్పంచ్ రామయ్య, రాజశేఖరరెడ్డి, బనవాసి నర్సింహులు,దాదా ఉసేన్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వేత్త పరసా రాధాకృష్ణ కు ఘన సత్కారం
## శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామానికి చెందిన టిటిడి ఉపన్యాసకులు పరస రాధ కృష్ణ అన్నదేవరపేటలోశ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో 9 రోజులు కూడా తన ప్రవచనాలను గ్రామ ప్రజలకు , భక్తులకు తెలియజేశారు. వారి యొక్క భక్తి భావాలను గౌరవించి శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ వారు గురువారం చిరుసత్కరం చేసి వారి యొక్క అభిమానాన్ని చాటుకోవటం జరిగిందిఈ మహత్తర కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.



### కల్లుకుంట గ్రామంలో జరిగిన ఘటన
# పై కేంద్ర మానవ హక్కుల కమిషన్ పూర్తిస్థాయి విచారణకు ఆదేశం- ఫలించిన బి.ఎస్.ఎస్ పోరాటం!

**అక్షర విజేత న్యూ ఢిల్లీ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని కల్లుకుంట గ్రామంలో జరిగిన అవమానమీయమైన ఘటనపై సీరియస్ అయ్యింది. బి.ఎస్.ఎస్.చీఫ్ హైకోర్టు న్యాయవాది కాకర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేంద్ర మానవ హక్కుల చైర్ పర్సన్ శ్రీమతి విజయ భారతి సాయిని కలిసి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించడం జరిగింది. ఎన్.ఎస్.ఆర్.సి కమిషన్ ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఏపీ పోలీస్ శాఖకు, మరియు ఉన్నతాధికారులకు వివరాలతో కూడిన అఫిడవిట్స్ వెంటనే సమర్పించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిగే వరకు,మానవ హక్కుల ఉల్లంగులకు పాల్పడిన ఎలాంటి వారినైనా ఉపేక్షించబోమని ఆమె పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ భేటీలో కో కన్వీనర్ సునీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ బి.ఎస్.ఎస్ శాఖ అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ పాల్గొనడం జరిగింది.










# వృద్ధాశ్రమంలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి**
తమ కుమార్తె మొదటి జన్మదిన వేడుకను తరతరానికీ వారధులైన వృద్ధుల నడుమ జరిపిన బళ్ల శ్రీకాంత్ రమ్య దంపతులుదేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామానికి చెందిన శ్రీకాంత్ చార్టెట్ అకౌంటెంట్ గా రమ్య సాఫ్ట్వేర్ ఉద్యోగినిగా బెంగుళూరు నందు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.తమ కుమార్తె మొదటి పుట్టినరోజు సంధర్భంగా మండలంలోని కృష్ణంపాలెం అంబేద్కర్ వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకను నిర్వహించారువృద్ధులకు పండ్లు భోజనం ఏర్పాటు చేసి వారి యోగ సమాచారాలను శ్రీకాంత్ దంపతులు అడిగి తెలుసుకున్నారుఆశ్రమ నిర్వాహకురాలు గుదే శ్యామలాదేవి సేవలను కొనియాడారు ఆశ్రమ నిర్వహణకు కొద్దిపాటి చిరు మొత్తాన్ని వారు అందించారుకార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామచంద్రరావు రమణ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు



# అన్నదేవర పేటలో భారీ అన్న సంతర్పణ

## శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

## 3500 మంది భక్తులు పాల్గొన్నారు





**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వచించిన వినాయక ఉత్సవాలుముగింపుపురస్కరించుకుని. భారీఅన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న సంతర్పణ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు 3000 మంది పాల్గొన్నారు. అనంతరం. వినాయక లడ్డూలు11 కేజీలు, 6 కేజీల. లడ్డూలకు వేలం పాట నిర్వహించారు. 11 కేజీ ల లడ్డూను వేలంలో 16,000 కు చాగల్లు గ్రామంనుండి వచ్చిన యువత ఉమ్మడిగా కలిసి చేజిక్కించుకున్నారు.రెండవ 6కేజీల లడ్డూ తాళ్లపూడి మండలానికి చెందిన తాడిపూడి వాస్తవ్యులు నామ నరేంద్ర రూ.11,500 కి వేలంపాటలో చేజిక్కించుకున్నారు. ఈ



కార్యక్రమాల్లో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక ఉత్సవ కమిటీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు వేలంపాటలో లడ్డూలను పాడుకున్నవారు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

# ప్రతీ ఒక్కరూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు

## కావాలి గ్రామపంచాయితీ కార్యదర్శి రాణి

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలోస్వచ్ఛత హీ సేవా వారోత్సవ మూడవరోజు కార్యక్రమ సందర్భంగా గురువారం. కుంతీదేవిగుడి ప్రాంగణంలో ప్రభుత్వ సిబ్బంది స్పెషల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు తదితరులచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ గావించారునేను పరిశుభ్రతకు కట్టుబడి ఉంటానని మరియు దీని కోసం సమయం కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.నేను సంవత్సరానికి 100 గంటలు, అంటే వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పని చేస్తాను.నేను చెత్త వేయను ఇతరులను చెత్త వేయనివ్వను.
నేను,నా కుటుంబం,నా ప్రాంతం, నా గ్రామం మరియు నా పని ప్రదేశంతో పరిశుభ్రత కోసం అన్వేషణను ప్రారంభిస్తాను.ప్రపంచంలోని దేశాలు శుభ్రంగా కనిపిస్తున్నాయని నేను నమ్ముతున్నాను.ఎందుకంటే వారి పౌరులు చెత్తను వేయరు లేదా అలా జరగనివ్వరు.ఈ దృఢ విశ్వాసంతో గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని ప్రచారం చేస్తాను.నేను ఈ రోజు తీసుకుంటున్న ఈ ప్రతిజ్ఞను 100 మంది ఇతర వ్యక్తులు తీసుకునేలా ప్రోత్సహిస్తాను.వారి 100 గంటలు పరిశుభ్రత కోసం కేటాయించేలా కృషి చేస్తాననిపరిశుభ్రత వైపు నేను వేసే ప్రతి అడుగు నా దేశాన్ని పరిశుభ్రంగా మార్చడంలో సహాయపడుతుందని నాకు నమ్మకం ఉంది అంటూ ప్రతిజ్ఞ




చేసారుకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతా భరత్ బాబు పంచాయితీ కార్యదర్శి రాణి సచివాలయ కార్యదర్శి గారపాటి రవికుమార్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ గ్రామ రెవిన్యూ అధికారులు షేక్ చాంద్ బాషా భీమశంకర ఏఎన్ఎం గన్నెమ్మ సోమశెట్టి అచ్చమ్మ పంచాయితీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# విజయవాడ వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు సేకరణ

## లక్ష రూపాయలు చెక్ ను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు అందజేసిన టిడిపి నాయకులు

**అక్షర విజేత దేవరపల్లి**
విజయవాడ వరద బాధితుల సహాయార్థం కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామం తరుపున తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో సేకరించిన లక్ష రూపాయల విరాళాలను గురువారం కొవ్వూరు పట్టణ టిడిపి కార్యాలయం నందు చాగల్లు మండలం అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, ఆళ్లహరిబాబు సమక్షంలో కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కొండపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బండి శ్రీను ,కొవ్వూరు తాలూకా రైస్ మిల్లర్స్అసోసియేషన్ అధ్యక్షులు సుంకవల్లి రమేష్ మార్కొండపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ కంద్రిక హరికృష్ణ మార్కొండపాడు జనసేన అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా రేలంగి విగ్రహావిష్కరణ

## -హాజరైన డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాధిక దంపతులు

**అక్షర విజేత, దేవరపల్లి**
హాస్య నట చక్రవర్తి, పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ అధినేత, వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక దంపతులు హాజరయ్యారు. గౌడ శెట్టి బలిజ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బుడ్డిగ శ్రీనివాస్, అధ్యక్షులు రెడ్డి రాజు, విగ్రహావిష్కరణ కమిటీ గెద్దాడ హరిబాబు, కొండేటి భీమారావు కడియాల గోపాల కృష్ణ, మార్గాని చంటిబాబు, సూరంపూడి శ్రీహరి, అత్తిలి రాజు అతిథులకు, ఆహ్వానితులకు ఘనంగా స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ అనంతరం జ్ఞాపికలు అందజేశారు. రేలంగి కుటుంబ సభ్యులను డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రాధికా దంపతులు కలిశారు. స్థానిక గోదావరి గట్టుపై గౌడ శెట్టి బలిజ సంక్షేమ సంఘం, విగ్రహావిష్కరణ కమిటీ నెలకొల్పిన రేలంగి వెంకట్రామయ్య కాంస్య విగ్రహాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.





## గర్ల్స్ కాలేజ్ అభివృద్ధి కమిటీ నియమకం........

## అభివృద్ధి కమిటీ పేద విద్యార్థులకు యూనిఫారం పంపిణీ....

## శాసన సభ్యురాలు దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**
బాధ్యతలు చేపట్టారూ.. అభివృద్ధి బాధ్యత భుజానేసుకున్నారుగర్ల్స్ కాలేజ్ అభివృద్ధి కమిటీ పై ప్రశంసలు తుని ఎమ్మెల్యే యనమల దివ్య బాధ్యత వహించే నేతలకు బాధ్యతలు అప్పగిస్తున్నారు.తన తండ్రి యనమల రామకృష్ణుడు ఆడబిడ్డల ఉన్నత విద్య కోసం తుని లో గర్ల్స్ కాలేజ్ ఏర్పాటు చేసారు.ఈకాలేజ్ ను మరింత అభివృద్ధి పరిచే ధృఢ సంకల్పంలోఉన్న ఎమ్మెల్యే యనమల దివ్య దంతులూరి వెంకటరాజు (బాబు) అధ్యక్షతన కళాశాల అభివృద్ధి కమిటీని నియమించారు.పదవులు అలంకార ప్రాయంగా కాకూడదని మేడం దివ్య ఆలోచనలకు అనుగుణంగా కళాశాలను అభివృద్ధి పర్చాలన్న బాధ్యతలను భుజాన వేసుకున్న అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ కాలేజ్ ఈశాన్యం సరిహద్దు గేటును 30వేల రూపాయల సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.అలాగేపది మంది పేద విద్యార్థులకు యూనిఫార్మ్స్ అందజేశారు.కమిటి సభ్యులను ఎమ్మెల్యే యనమల దివ్య అభినందించారు.






# నూతన కమిషనర్ గా బాధ్యతలు

## స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు

## ప్రత్తిపాటి ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీహరిబాబు

**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట మున్సిపల్ నూతన కమిషనర్ గా శ్రీహరిబాబు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన అనంతపురం జిల్లాలో అదనపు కమిషనర్ గా పనిచేస్తూ చిలకలూరిపేట కు బదిలీ అయ్యారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాజి మంత్రివర్యులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు....



# ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ జూడో జట్టు ఎంపిక

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట ఏఎంజి హై స్కూల్ నందు 18-09-2024 వతేదీన ఉమ్మడి గుంటూరు జిల్లా జూడో సెలక్షన్స్ అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి %చీ%. సురేష్ కుమార్ పర్యవేక్షణలో జరిగాయి. అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనపరిచి, గుంటూరు జిల్లా జట్టు ఎంపికై త్వరలో తిరుపతిలో జరగబోయే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీలలో పాల్గొనబోవుచున్నారు. వీరిని ఏఎంజీ సంస్థ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి , ఏఎంజీ హై స్కూల్ హెచ్ఎం కే కృపాదానం పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఖాదర్ మస్తాన్ చిలకలూరిపేట జోన్ అధ్యక్షులు ఖాసీం బుడే కార్యదర్శి పిలుపు రాజు, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సహాయక కార్యదర్శి బి శ్రీనివాస్ అలాగే సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వి సుబ్బారావు ఇమ్మానియేల్ రాజు పల్నాడు జిల్లా జూడో అసోసియేషన్ కార్యదర్శి సాయిరాం కోచ్ శిరీష ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు కె రాజు డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లిఅండర్ 14 బాలుర విభాగము లి

1. కె జాషువా ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్)
2. కే చైతన్య రెడ్డి ( ఏ ఎం జి హై స్కూల్ )
3. డి రేవంత్ బాబు.( డాన్ బాస్కో %జు. వీ% స్కూల్ )
4. రాజ్ కుమార్ ( డాన్ బాస్కో టిఎం స్కూల్ )
5. ఎం వినోద్ కుమార్ ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
6. %వా%.యశ్వంత్ ( డాన్ బాస్కో %ు. వీ% స్కూల్ )
7. టి ఫ్రానీ జాకోబ్ జోన్స్ ( ఏ ఎం జి హై స్కూల్ )

అండర్ 14 బాలికల విభాగం

1. ప్రశాంత ధన్య ( డాన్ బాస్కో టిఎం స్కూల్ )
2.. హవీలా ( ఏ ఎం జి హై స్కూల్ )
3.. కావ్య( ఏ ఎం జి హై స్కూల్ )
4.. పావని( ఏ ఎం జి హై స్కూల్ )
5.. లాస్య( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
6.% భాను శ్రీ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
7.. అమూల్య( ఏ ఎం జి హై స్కూల్ )

లి అండర్ 17 బాలుర విభాగం లి

1.. దిలీప్ కుమార్( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )




2. జాన్ జోసఫ్ ( హై స్కూల్ )
3. అభినయ్ ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
4. మనోహార్ దాస్( ఏ ఎం జి హై స్కూల్ )
5. యెహెూషువ ( ఏ ఎం జి హై స్కూల్ )
6. నితిన్ రెడ్డి( ఏ ఎం జి హై స్కూల్ )
7. నందకుమార్ ( ఏ ఎం జి హై స్కూల్ )
8.నాగ మణికంఠ ( ఏ ఎం జి హై స్కూల్ )
9.. పవన్ కుమార్( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
10. దిలీప్ ( స్కూల్)

లిఅండర్ 17 బాలికల విభాగం లి

1. ప్రభావతి( ఏ ఎం జి హై స్కూల్ )
2.. జెస్సికా ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
3.. దుర్గా భవాని ( డాన్ బాస్కో టి ఎం స్కూల్ )
4. రోజా( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
5.. సుష్మ ( ఆంధ్ర హై స్కూల్ )
6. శ్రీలత( ఏ ఎం జి హై స్కూల్ )
7.. సంజన ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
8.. ప్రిన్సి ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ )
9.. యశస్విని లక్ష్మి ప్రియ ( ఏ ఎం జి హై స్కూల్ )

# వరద బాధితులకు రూ.5 లక్షల వస్తువులు పంపిణీ చేసిన శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలు





**అక్షర విజేత, విస్సన్నపేట**

తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేట కు చెందిన శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ మేడా మోహనరావు, డైరెక్టర్.హర్ష విజయవాడ వరద బాధితులకు రూ.5 లక్షల విలువ గల వస్తువులు 160 కుటుంబాలకు గురువారం అందచేశారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1.5 లక్షలు చెక్కు రూపంలో స్థానిక తహసిల్దార్ కె.లక్ష్మి కళ్యాణి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందించారు. వరద బాధితుల సహాయార్థం నిత్యవసర వస్తువులను విజయవాడ రాజీవ్ నగర్ కాలనీలో 160 కుటుంబాలకు అందించేందుకు కుక్కర్లు,హీటర్లు,దుప్పట్లు, నిత్యావసర సరుకులు మొదలగు సామాగ్రి నేరుగా బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య భూమిక పోషించిన ఇంటర్మీడియట్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కాజా శ్రీనివాసరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ కుమార్,కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం),బి.బాబురావు (మ్యాథ్స్), దుర్గారావు,మండల తహసిల్దార్ కార్యాలయ డి.టి.మోతే, విశ్రాంత ప్రిన్సిపాల్ ముంగా జయరాజు, మైలవరం డివిజన్ నుండి విద్యా సంస్థల అసోసియేషన్ ప్రెసిడెంట్, శ్రీ సిద్ధార్థ కళాశాలల మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పడాలకు ఘన నివాళులు....

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో కోటనందూరు శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన పడాల వీరభద్రరావుకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ మేరకు కోటనందూరులో పడాల వీరభద్రరావు సంస్మరణ సమావేశం గురువారం జరిగింది. పడాల వీరభద్రరావుతో తమకుగల అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన సేవల్ని కొనియాడారు. అల్లూరి చరిత్రపై ఆయన తండ్రి పడాల రామారావు వందకు పైగా పుస్తకాలను రాస్తే.. వీరభద్రరావు అల్లూరి చరిత్ర మరుగున పడిపోకుండా, అల్లూరి నడయాడిన ప్రాంతాల్లో ఆదివాసీలతో మమేకమై ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారని, ఆయనతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఆగిపోకూడదని, వాటిని కొనసాగించి పడాల ఆశయాలను కొనస్సగించాలి అని వక్తలు అభిప్రాయాలని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి వాడపల్లి వెంకటరమణమ్మ, కోటనెనందూరు శివాలయం చైర్మన్ శ్రీవత్సవాయి నారాయణ



మూర్తి రాజు, కోటనందూరు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుడు దాడి గోవిందరావు,కాకరాపల్లి వివేకానంద యువజన సంఘ ప్రతినిధి కె.వి.వి.సూరిబాబు,సినీ నటుడు మహర్షి రమణ, అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ అధ్యక్షుడు లక్కాకుల బాబ్జి, కరక పైడియ్య, గజ్జలపు జయప్రకాశ్ తదితరులు వీరభద్రరావుకి నివాళులు అర్పించి ప్రసంగించారు..

# దళిత మహిళ గోవిందమ్మకు న్యాయం జరిగేంతవరకు ఆగదు ఈ పోరాటం దళిత సంఘాల జే.ఏ.సీ!ం

**చలో కలెక్టరేట్ అంటూ ముక్త కంఠంతో గర్జించిన దళిత ప్రజా సంఘాలు!**

**అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:**

ఈవిధంగా సందర్భంగా దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత గోవిందమ్మను వివస్త్రను చేసి ఘటన యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకునేలా ఉంది.ఈ ఘటనలో స్త్రీలు ఒక స్త్రీ పట్ల అనుసరించిన తీరు యావత్ స్త్రీ సమాజమే సిగ్గుపడేలా ఉంది.. కర్నూలు జిల్లా,పెద్దకడుబూరు మండలం,కల్లుకుంట గ్రామంలో 2023 ఫిబ్రవరి 14 న మాదిగ కులానికి చెందిన ఈరన్న, చాకలి కులానికి చెందిన నాగలక్ష్మి లు కులాంతర వివాహం గ్రామ పెద్దల సహకారంతో పెళ్లి చేసుకోవడం జరిగింది. దీనిని జీర్ణించుకోలేని బీసీ కులాల వారు అందరూ కలిసి కక్షతో ఒక పథకం ప్రకారం ఊర్లోకి వచ్చిన దళిత గోవిందమ్మను బీసీ మహిళలందరూ కలిసి స్తంభాన్నకి కట్టేసి వివస్త్రను చేశారు.ఈ ఘటన లో పాల్పడిన మరికొంతమంది నిందితులను తక్షణమే ఎఫ్.ఐ.ఆర్ లో చేర్చి అరెస్టు చేయాలి అని అదేవిధంగా 1. సెక్షన్లు బి.ఎన్.ఎస్ 109 (2), 61( 1),(2), మరియు ఎస్సీ ఎస్టీ 2015. 3 (2) (. క్రింద కేసు నమోదు చేయాలి. గోవిందమ్మ కుటుంబానికి ప్రాణరక్షణ కల్పించాలిఅదేవిధంగా ఈ కేసును సుమోటోగా తీసుకొని నిష్పక్షపాతంగా బాధితురాలకి న్యాయం చేయాలి అడిషనల్ స్థాయి నుండి అధికారులుచే విచారణ చేపట్టాలి .గ్రామాల్లో నిరంతరం పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలి.బాధిత మహిళ గోవిందమ్మ, చెప్పిన ప్రకారం అసలైన ముద్దాయిలందరిని ఎఫ్.ఐ.ఆర్ లో చేర్చాలని. కలెక్టరేట్ ఎదుట జిల్లా నుంచి తరలివచ్చిన వందలాదిమంది దళిత నాయకులు కార్యకర్తలు అందురు కలిసి కలెక్టట్ ఎదుట ధైర్యంగా ధర్నా చేయడం జరిగింది. తదనంతరం దళిత జే.ఏ.సీ నాయకులందరూ కర్నూలు జిల్లా సర్వోన్నత అధికారైనటువంటి కలెక్టర్ కి దళిత ప్రజా సంఘాలు జిల్లా నాయకులు జయన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర దాదిపోగు.నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాదిగ,ఏపీ ఎమ్మార్పీఎస్ జయన్న, జయరాజు,కృపయ్య,గుండు పోగుల రంగన్న (అలియాస్) నేపాల్ మాదిగ, రాజు,ఎస్కేల్ జై భీమ్ ఎమ్మార్పీ ఎస్ ప్రశాంత్, లక్ష్మీనారాయణ, సమతా సైనికదళ్ నాయకులు రంగయ్య, మాలమహానాడు నాయకులు నరసన్న, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు బతుకమ్మ,ఛార్లెస్ అందరూ కలిసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందికోన ఈరన్న, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్న,ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజ్,కృపాయ్య, రాజు,ఏజేకల్,ఖలేబూఅదే విధంగా పెద్దకడూబూరు గ్రామ దళిత ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# విజయవాడ వరద బాధితులకు తన వంతుగా 25 కోట్ల రూపాయలు ప్రకటించిన గౌతమ్ ఆధాని.



## రాహుల్ పై వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని భీమవరంలో ధర్నా...

### రాహుల్ గాంధీపై చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం...
### పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...
### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతపాటి హరి కుమార్ రాజు డిమాండ్.....

**అక్షరవిజేత,భీమవరం:**
రాహుల్ గాంధీ పై చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఖండిస్తు న్నామని, రాహుల్ పై వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతపాటి హరి కుమార్ రాజు అన్నారు. రాహుల్ గాంధీని ఉగ్రవాది అంటూ బీజేపీ నేత లు చేసిన వ్యాఖ్యలకు నిరస నగా భీమవరంలో గురువారం కాంగ్రెస్ నేతలు ధర్నా చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా హరి కుమార్ రాజు మాట్లాడుతూ. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మంచి కాదని, బీజేపీ నేతలు హద్దులు దాటి వ్యవహరి స్తున్నారని అన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అన్ని మతాలు, కులాలను సమానంగా చూసిందని చెప్పారు. రాహుల్ నాన్నమ్మ, తండ్రి ఇద్దరూ తీవ్రవాదుల చేతుల్లో బలయ్యారని, రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ భీమవరం ఇన్ ఛార్జ్ తమలంపూడి వంశీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ నేతలు తక్షణమే క్షమాపణ




చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కాకర రాజ్ కుమార్, యాడ్ల శివాజీ, కోలుకులూరి అర్జున్ రావు, మోకా శ్రీనివాస్ దుండి. రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి ఎనర్జీ డెవలప్ చేసే యంత్రాంగం పెద్ద ఎత్తున రావాలి...

**అక్షరవిజేత,భీమవరం:**
చెత్త నుండి ఎనర్జీ డెవలప్ చేసే విధానాన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున ఒక మహా యజ్ఞం లా వస్తే కాలుష్య నివారణ పెద్ద ఎత్తున జరుగుతుందని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా కాలుష్య ప్రమాదాన్ని హెచ్చరిస్తూ కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ డాక్టర్ జగపతి రాజు మాట్లాడారు. చెత్త నుండి సంపద సృష్టించే పరిశ్రమల స్థాపించి పలు ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నందున వీటిని పెద్ద ఎత్తున అమలు జరపగలిగితే కాలుష్య నివారణ విషయంలో కొంతైనా విజయం సాధించగలమని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణం రాజు మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థిని విద్యార్థులు, యువత ప్లాస్టిక్ నివారణ కు చిత్త శుద్ధితో కృషి చేయాలని కోరారు.




కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ పి ఎస్ ఆచా ర్యులు, సిహెచ్ జెఎన్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో క్రమశిక్షణ మంచి ఆలోచనలు ఉన్న తంగా తీర్చిది ద్దుతాయి....

**అక్షరవిజేత,భీమవరం:**
విద్యార్థి ప్రాథమిక దశ నుంచి మంచి ఆలోచనలతో నైతిక విలువలు పెంపొందించుకుం టూ విద్యార్థిగా ఎదిగితే ఎంతో ఉన్నత స్థానానికి ఎదుగుతా డని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. భీమవరం రూరల్ మండలం చిన అమీరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో " హ్యూమన్ వాల్యూస్ అండ్ ఎథిక్స్" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ జి శశికళ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పుడు ఉన్నతమైన ఆశయాలతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాలు అందుకునే విధంగా ముందుకు సాగాలని ఆయన హితవు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద వర్గాల నుండి కూడా జాతీయస్థాయిలో శాస్త్రవే త్తలుగాను, ఇంజనీ ర్లుగాను, ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎందరో ఉన్నత స్థానాలకు వచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా సివిల్



ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ కె వి ఎస్ టి లవ కుమార్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు వి అనురాధ, జి శ్రీ సత్య, చింతపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై విజిలెన్స్ దాడులు...

### 2,123 కేజీల బియ్యం. ఒక వ్యాన్, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం...
### నలుగురు వ్యక్తులపై కేసు నమోదు...

**అక్షరవిజేత,రావులపాలెం:**
రావులపాలెం మండలం రావులపాడులో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికా రులు బుధవారం తనిఖీలు నిర్వహించి ఒక ఖాళీ స్థలంలో అక్రమంగా నిల్వ చేసిన 2,123, కేజీల పి.డి.ఎస్ ( రేషన్) బియ్యంతో పాటు ఒక వ్యాన్, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకు న్నారు. నలుగురిపై కేసు నమోదు చేసారు. అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం రావులపాలెం మండలం రావులపాడులో వెలగల దుర్గారెడ్డికి చెందిన ఖాళీ స్థలంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆ ఖాళీ స్థలంలో 36 సంచుల్లో ఉన్న 2,123 కేజీల పి.డి.ఎస్ బియ్యంతో పాటు అక్కడ ఉన్న మూడు మోటార్ సైకిళ్ళు, ఒక వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు. రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్. ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ బియ్యాన్ని ఊడిమూడికి చెందిన నాగవరపు సత్యరామ విశ్వేశ్వరావు, ఆర్. ఖండ్రిగకు చెందిన కానూరి వీర వెంకయ్య, గోపాలపురం గ్రామానికి చెందిన మేడపాటి శ్రీనివాసరెడ్డి మోటార్ సైకిళ్ళపై తీసుకొచ్చినట్టు తెలిపారు. వీరు తమ గ్రామాల్లో రేషన్ కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి కర్రి రామిరెడ్డి అనే వ్యక్తికి విక్రయించారని తెలిపారు. ఈ పి.డి.ఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేయడంతో దాడి చేసి స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఈ బియ్యం విలువ సుమారు రూ. 9,79,658 ఉంటుందని, బియ్యంతో పాటు తూకం వేసే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నామ న్నారు. 6 ఏ క్రింద కేసు నమోదు చేసి బియ్యం అక్రమ నిల్వ చేస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసు స్టేషన్ కు సిఫారసు చేసామని చెప్పారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లో పి.డి.ఎస్ (చౌక బియ్యం)



అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, పి.డి.ఎస్ బియ్యం కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాకు సంబందించిన సమాచారం తెలిస్తే రీజనల్ విజిలెన్స్ ఎస్.పికె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి (ఫోన్ నెంబర్ 8008203261) కు సమాచారం ఇవ్వాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, వీరబాబు, లోవరాజు, సి.ఎస్. డి.టి అలీషా పాల్గొన్నారు.

## విరాళం అందించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు.బండి కిష్టప్ప

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
పట్టణంలోని జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళం. అందించిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప.గురువారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి యూత్ నాయకుల హరీష్ కుమార్ తో కలిసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేష్ ఇతర కమిటీ సభ్యులకు రూ. 10100లు విరాళం ప్రకటించారు. జూనియర్ కళాశాల ఆవరణలో నూతన ఆడిటోరియం నిర్మాణం చేపట్టనున్నట్లు కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, అధ్యాపకులు ఆడిటోరియం నిర్మాణం విషయమై వాల్మీకి సంఘం అధ్యక్షులకు వివరించడంతో ఆయన సుముఖత వ్యక్తం చేసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సంస్థ అధ్యక్షులు అధ్యాపకులు, అభివృద్ధి కమిటీ సభ్యుల తో మాట్లాడుతూ ఆడిటోరియం విద్యార్థులతోపాటు, ఎన్నో కళా సంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని. ఆయన తెలిపారు. మీరు ఆడిటోరియం నిర్మాణంకు స్థానిక వ్యక్తిగా నా వంతు సహకారం అందించడం నాకు ఎంతో సంతోషమని ఆయన తెలిపారు.



## రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు దంపతులకు ఘన స్వాగతం.

### పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికిన రామసేన, పలు దేవాలయాల కమిటీ సభ్యులు.

**అక్షర విజేత, గోకవరం.**
అమెరికా పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకొని, గురువారం భారతదేశానికి తిరిగి వచ్చిన విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులకు ఘన స్వాగతం లభించింది. గత నెల 26వ తేదీన కంబాల శ్రీనివాసరావు దంపతులు అమెరికాలోని వారి కుమార్తెల వద్దకు వెళ్లారు. అక్కడ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని, సుమారు నాలుగు వారాలు అనంతరం అమెరికా నుంచి తిరిగి స్వదేశమైన భారతదేశానికి బయల్దేరారు. గురువారం తెల్లవారుజామున హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో దిగి, అక్కడ నుంచి మరలా బయలుదేరి మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో కంబాల శ్రీనివాసరావు దంపతులకు, బంధువులు, రామసేన సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పలు గ్రామాల ప్రజలు పూలదండలు వేసి, పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు. వారందరి సమక్షంలో అక్కడి నుంచి భారీ ర్యాలీగా కంబాల శ్రీనివాసరావు గోకవరం స్వగ్రామానికి బయలుదేరారు. మార్గంలోని కోరుకొండ శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి కమిటీ సభ్యులు, శ్రీరంగపట్నం గ్రామస్థులు, గుమ్మల దొడ్డి గ్రామం వద్ద శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, బావోజిపేట గ్రామం వద్ద, వెదురుపాక, బావోజిపేట గ్రామ హిందూ బంధువులు, వీర్లంక పల్లి గ్రామం వద్ద అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, అలాగే గోకవరంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువలతో సత్కరించారు. ఆయా గ్రామాల ఆలయాల వద్ద అయన పూజలు నిర్వహించారు. గోకవరం చేరుకున్న కంబాల శ్రీనివాసరావు దంపతులకు గోకవరం నుంచి తంటికొండ రోడ్డు లోని సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఆయన సిబ్బంది దంపతుల ఇరువురికి పుష్పాలుజల్లుతూ, హారతులు పట్టి, స్వాగతం పలికారు. గోకవరం విచ్చేసిన ఆయనను పలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు, మర్యాదపూర్వకంగా కలిసి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర, విశ్వహింద ధర్మ పరిరక్షణ సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్ట నూకేశ్వర కళ్యాణ్, మామిడి సత్యనారాయణ, కట్టా దొరబాబు, దాసరి ధర్మరాజు, ఆచంట రాజు, సత్తి వెంకటరెడ్డి, గోపీనాథ్ గుప్తా, గండ్రేడి సన్యాసి రావు, సాయి, రాయిపాటి గోవింద రావు, మందపాటి సతీష్,అరిగాల సాంబ శివ,మహిపాల నాగేశ్వర రావు, కంబాల చక్ర ధరుడు, కంది సూరి బాబు, ఏగి సాంబ శివ రావు,కోరుపల్లి అప్పల స్వామి,కటకం చలం,పోసిన వెంకటేశ్వరరావు, గండ్రెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు..



# సాగునీటి సలహా మండలి ఐఏబీ సమావేశం




**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
అనంతపురం నగరంలోని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి ఐఏబీ సమావేశం నిర్వహణ.సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక %ఢ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ఐఏబి చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, తదితరులు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ కె.నాగరాజ, కన్వీనర్ మరియు హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ దేశేనాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవోలు వసంత బాబు, రాణి సుస్మిత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆయా శాఖల ఈఈలు, డిఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# చంద్రన్నపాలనలో పునః ప్రారంభమైన అన్న క్యాంటీన్....

**అక్షర విజేత**ఘుమ ఘుమలాడే వంటకాలు.ఆహా ఏమి రుచి.చంద్రన్న పాలనలో పునఃప్రారంభంమైన అన్నా కేంటిన్ పేదోళ్ళ కడుపు నింపుతుంది.గతంలోనేచంద్రబాబు పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో అన్నాకేంటిన్లను ప్రారంభించారు.ఆతర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాజకీయ విషం చిమ్మి అన్నా కేంటిన్లకు మంగళం పలికారు.తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా కేంటిన్లను తెరిపిస్తానని మాటిచ్చిన చంద్రబాబు తిరిగి అన్నాకేంటిన్లను తెరిపించారు.ఇందులో







భాగంగా తుని మున్సిపల్ పార్కు సమీపంలో లోగడున్న చోటే అన్నా కేంటిన్లను తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు చేతుల మీదుగా పునః ప్రారంభమైంది.మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, పలు విభాగాలను ప్రారంభించారు మాజీ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ,కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,మల్ల గణేష్, చోడిశెట్టి గణేష్,కుక్కడపు బాలాజీ , సీనియర్ నేతలు యనమల రాజేష్,సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి,పరవాడ తాతబాబు ,కొయ్యా శ్రీను ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, గాడి రాజుబాబు, అప్పన రమేష్, చొక్కా అప్పారావు,వెలగా కృష్ణారావు, పోలిశెట్టి రామలింగేస్వరరావు, బొడపాటి సత్తిబాబు, వెలుగుల గోపాల కృష్ణ,తదితరులు ఈకార్యక్రమానికి హాజరై పసందైన వంటకాలు రుచి చూసారు.పేదలు వచ్చి ఆహా ఏమి రుచి అంటూ భోజనం స్వీకరించారు

# ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ.శిక్షణను సద్వినియోగం చేసుకోండి.ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్.

అక్షర విజేత అరకులోయ.
ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువతకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వ. అభిషేక్ స్పష్టం చేశారు.స్థానిక యూత్ శిక్షణ కేంద్రంలో ఆతిథ్య రంగంలో శిక్షణ పొందుతున్న 60 మంది గిరిజన యువతకు శిక్షణ సామాగ్రిని కిట్లను పిఓ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కింద యువతకు శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఆతిథ్య రంగంలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.శిక్షణాకాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు.శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు.ఎంపిక చేసిన 60 మంది యువతకు నాలుగు నెలలు శిక్షణ అందిస్తారని చెప్పారు.శిక్షణాకాలంలో ఉచితంగా భోజనం వసతి సౌకర్యం కల్పిస్తారని అన్నారు. ఇప్పటివరకు 178 మందికి శిక్షణ అందించగా 168 మంది వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు పొందారని స్పష్టం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని ఉపాధి అవకాశాలు అందాలని చెప్పారు.ఆదిత్య రంగంలో విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఎక్కడ ఎలా మాట్లాడాలో అవగాహన కలిగి ఉండాలన్నారు.ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలబడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ జేడీఎం కళ్యాణి, గురుకులం ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి, దసపల్లా మేనేజర్ రత్నం, ఇన్స్పెక్టర్లు రవి,మధు, తదితరులలు పాల్గొన్నారు.



# డ్రైనేజీ అస్థవ్యస్థం వాటర్ ట్యాంక్ వద్ద అపరిశుభ్రత

**అక్షర విజేత డి. హిరేహాల్ ప్రతినిధి**
డి. హిరేహాల్ మండలం సోమలాపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉన్నాయని గురువారం స్థానికులు విలేకరులకు సమాచారం అందించారు. వాటర్ ట్యాంకును శుభ్రం చేయకపోవడంతో కలుషితమైన తాగునీరు వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీటీసీ మొండి మల్లికార్జున, అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని ప్రజలు వాపోయారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



# పిచ్చి కుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

**అక్షరం విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని గుగ్గరట్టిలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. బుధవారం ఓ పిచ్చికుక్క దాడిలో ఇద్దరు చిన్నపిల్లలు, ఒక వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పట్టణంలో కుక్కలు స్వైరవిహారంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.



## వరద బాధితులకు రూ. 8. 20 లక్షల విరాళం అందించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

విజయవాడ వరద బాధితులకు రాయదుర్గం జిన్స్ పరిశ్రమ అసోసియేషన్ నాయకులు, వివిధ పరిశ్రమల యజమానులు రూ.8.20 లక్షల డీడీలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. గురువారం విజయవాడలో రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులుతో కలిసి అందించారు. వారిని ముఖ్య మంత్రి అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు హనుమంతు, మురళీకృష్ణ, శ్రీనివాసులు, నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.ఢ



# ఉచిత ఇసుక విధానంపై ఆన్లైన్ పోర్టల్‌ను అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి

నారా చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం ప్రారంభించారు .
**అక్షరవిజేత,భీమవరం:**
స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉచిత ఇసుక కోసం ప్రజలు ఆన్లైన్ లో సులభతరంగా నమోదు చేసుకొనే ప్రక్రియను క్రమబద్ధమైన రీతిలో రూపొందించడం జరిగిందన్నారు. ఇసుక రవాణాకు కేటాయించిన వాహనం ఎక్కువ సమయం స్టాక్ పాయింట్ వద్ద వేచి ఉండకుండా కేటాయించిన సమయానికి లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాహనానికి జి.పీఎస్. విధానం ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారానే కాకుండా వ్యక్తిగ తంగా కూడా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేలా పోర్టల్ రూపొందించడం జరిగింద న్నారు. ఉచిత ఇసుక సరఫరాపై వినియోగదారుల నుండి అభిప్రాయం తీసుకుంటామని, వారి సూచనలను కూడా పరిగణ నలోనికి తీసుకుంటా మన్నారు. ఇసుక సరఫరాలో అక్రమాలు జరగకుండా అవసరమైన ప్రతీ వ్యక్తికి ఉచిత ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.ము ఖ్యమంత్రి వర్చువల్ కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కర్ రావు, జిల్లా గనుల శాఖ అధికారి జయ ప్రసాద్, జిల్లా రవాణా అధికారి ఉమామహే శ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ పీడీ పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నరకప్రాయం బోరుబిడ్డ రహదారిలో ప్రయాణం అగచాట్లు

## పడుతున్న గిరిజనులు.. పట్టించుకోని పాలకులు అధికారులు .

**అక్షర విజేత అరకులోయ.**

ప్రభుత్వాలు మారుతున్న పాలకులు ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారులు బదిలీపై వస్తు పోతున్న గిరిజనుల తలరాతల మాత్రం మారడం లేదు. 77 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో అనేక మారుమూల గిరిజన గ్రామాల రహదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. దీనికి నిదర్శనమే అరకు లోయ మండలంలోని ఇరాగాయి పంచాయితి బొరిబెడ్డ గ్రామాన్ని పేర్కొనవచ్చు.మండలంలోని గన్నెల పంచాయతీ కేంద్రం ప్రధాన జంక్షన్ నుండి బోరుబడ్డ గ్రామానికి వెళ్లే రహదారి అత్యంత నరకప్రాయంగా మారింది. ఈ రహదారిలో ప్రయాణానికి గిరిజనులు అష్ట కష్టాలు పడడమే కాకుండా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళనలకు గురి అవుతున్నారు. ప్రధానంగా వర్షాకాలంలో ఈ రహదారుల్లో ప్రయాణం చెయ్యాలంటే పెద్ద సాహసమే చెయ్యవలసి వస్తుంది అని గిరిజనులు వాపోతున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు సైతం వెళ్ళలేని పరిస్థితిలో రహదారి అత్యంత దుర్భరంగా తయారయ్యింది అని గిరిజనులు అంటున్నారు. మారు మూల గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నామని పాలకుల చేస్తున్నా ప్రకటనలు పత్రికలకి పరిమితం అవుతూ వున్నాయని గిరిజనులు వాపోతున్నారు అత్యవసర సమయాలలో రోగ బాధితులను ఆసుపత్రులకు తీసుకువెళ్లాలంటే అష్ట కష్టాలు పడవలసి వస్తుందని గిరిజనులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఆనేక మారుమూల గ్రామాల రహదారులు అభివృద్ధికి నోచుకుంటున్న బోరు బెడ్డ రహదారికి మాత్రం మోక్షం కలగడం లేదని ఆది వాసి గిరిజనులు గగ్గోలు పెడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో ప్రజాప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఎటువంటి ఫలితం లేకపోయిందని గిరిజనులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గర్భిణీ స్త్రీలను సుఖ ప్రసవం కోసం. ఆసుపత్రులకు తీసుకువెళ్లాలంటే నరకయాతన పడవలసి వస్తుందని కొన్ని సందర్భాల్లో మార్గమధ్యలోనే గర్భిణీ స్త్రీలు మృత్య వాత పడిన సందర్భాలు కూడా కోకొల్లలు అని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. తమ గ్రామ రహదారి అభివృద్ధిపై పాలకులుకు అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గిరిజనులు లభోదీబో మంటున్నారు. తమ గ్రామానికి ఏనాడు ఉన్నతాధికారులు మండల అధికారులు సందర్శించిన దాఖలాలు లేనే లేవని గిరిజనులు స్పష్టం చేస్తున్నారు. తమ గ్రామ అద్వాన్న రహదారి సమస్యను పట్టించుకోక, పాలకుల కరుణ లేఖ, అధికారుల పర్యటనలు కానరాక అష్ట కష్టాలు పడుతున్నామని గిరిజనులు వాపోతున్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ







పాలకులు బోరుగడ్డ అద్వాన రహదారిపై దృష్టి సారించి అభివృద్ధికి నిధులు కేటాయించి ప్రయాణానికి గిరిజనులు పడుతున్న కష్టాలను తొలగించాలని బోరుబడ్డ గ్రామ గిరిజనులే కాకుండా సమీప గ్రామాల గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాలకొల్లు ఎంపీడీవో కార్యాలయం నుండి రూ.59,300/- లు వరద బాధితులకు విరాళం...

**అక్షరవిజేత,భీమవరం:**

గురువారం స్థాని కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి పాలకొల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంఘాని వెంకటేశ్వరరావు రూ.59,300/- లు వరద బాధితుల విరాళం నిమిత్తం డి.డిని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మొత్తం ఈ విరాళాన్ని సేకరించి అందజేయడం జరిగింది. డి.డి అందజేసిన సందర్భంలో పాలకొల్లు ఎంపీడీవో సంఘాని వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు ఉన్నారు.



# పద్మాపురం గార్డెన్ లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయండి.ఐటీడీఏ పీవో అభిషేక్.

**అక్షర విజేత అరకులోయ.**

అరకులోయ, :స్థానిక పద్మాపురం బొటానికల్ గార్డెన్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం పద్మాపురం గార్డెన్,కొత్తవలస హెచ్ఎంటీసి గార్డెన్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ పద్మాపురం గార్డెన్ లో పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఎక్కడెక్కడ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలో సూచించారు. అదేవిధంగా కొత్తవలస హెచ్ఎంటీసీలో కాటేజీల వరకు సిసి రోడ్లను నిర్మించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఏఈ అభిషేక్,పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.



# శానిటరీ వర్కర్ల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి...

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ అధికారుల కు ఆదేశాలు...

**అక్షరవిజేత,భీమవరం:**

గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ శానిటరీ పనివాళ్ల ఆరోగ్య భద్రతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శానిటరీ వర్కర్ల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహించి పరీక్షలు చేయించాలన్నారు. శానిటరీ వర్కర్స్ వినియోగించే బ్లౌజులు, సబ్బులు, నూనెలు అందజేయాలన్నారు. విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పనిచేయడానికి వెళ్లిన శానిటేషన్ వర్కర్లకు రెండు జతలు బట్టలు చొప్పున అందజేయాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. శానిటేషన్ వర్కర్లకు వారి అవసరాలు, ఇబ్బందులను గుర్తించి రికార్డులను మెయింటైన్ చేయాలని సూచించారు. వారి విషయంలో నామమాత్రంగా కాకుండా మనసుపెట్టి పగడ్బందీగా పనిచేయాలని అన్నారు. వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మందులతో పాటు, వారానికి ఒకసారి న్యూట్రిషన్ ఫుడ్ అందజేయాలని సూచించారు. వారి కొరకు ప్రత్యేక అధికారులను కేటాయిం చాలని సూచించారు. మున్సిపాలిటీల్లో ఖాళీగా ఉన్న మున్సిపల్ స్థలాలను



గుర్తించాలని అన్నారు. ఎక్కడ ఆక్రమాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో ఆహ్లాదకరమైన పార్కులు క్రీడలకు సంబంధిం చిన కోర్టులను తయారు చేసి పట్టణాల సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, వర్చువల్ ప్రోగ్రాంలో అన్ని మున్సిపల్ శాఖ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు విద్యాశాఖ అధికారులు, సిబ్బంది రూ.8,53,768/- లు భారీ విరాళం ...

### విద్యాశాఖ సమాజాన్ని విద్యతో ముందుకు నడిపించడంతోపాటు ఆపద సమయంలో వెన్నుదన్నుగా నిలవడం గమనార్హం...

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి....

**అక్షరవిజేత,భీమవరంబీ**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు ద్వారా సేకరించిన రూ.8,53,768/- లు డిమాండ్ డ్రాఫ్టు ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని క్యాంపు కార్యాలయం నందు కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున విరాళం అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ఇటువంటి సహాయ పూర్వక లక్షణాలను అలవర్చడం గొప్ప విషయం అని జిల్లా కలెక్టర్ కొనియా డారు.జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ ఈ మొత్తం విరాళం కూడా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహాయం చేశారని తెలిపారు.



# వర్కర్ల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక చర్యు చేపట్టాలి...

**అక్షరవిజేత,భీమవరం:**

గురువారం స్థా“క కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదవాడ నాగరాణి ము“స్పల్ టరీ ప“వాళ్ల ఆరోగ్య భద్రగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్కర్ల ఆరోగ్య సంరక్షణం” ప్రత్యేక మెడికల్ క్యాంపునుర్వహించి పరీక్షు చేయించాన్నారు. వర్కర్స్ వియోగించే బ్లౌజు, సబ్బు, నూనె అందగుర్తించి రికార్డును మెయింటైన్ చేయ‘సూచించారు. వారి విషయంలో నామమాత్రంగా కాడా మనసుపెట్టి పగడ్బందీగా అన్నారు. వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తు తీసుకోఎ‘ మందగా -న్న ము“స్పల్స్థలాను గుర్తించ అన్నారు. ఎక్కడ ఆక్రమాఽగురికాఽ చర్యు తీసుకోవాన్నారు. ఖాళీ ప్రదగాంలో అ“్న ఋ“స్పల్ శాఖ కమిషనర్లు, తదితరు పాల్గొన్నారు.

